ప్రజాశక్తి

మంగళవారం 4 ఫిబ్రవరి 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి

సాంకేతికత అందిపుచ్చుకొని

కేసులు ఛేదించాలి

- ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి
- టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ

మొక్కలు నాటుతున్న ఐజి సర్వేశ్రేష్ఠ త్రిపాఠి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని కేసులను ఛేదించాలని గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి పోలీసు అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గుంటూరు రేంజ్ ఐజీ సోమవారం ఒంగోలు టూటౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి రిసెప్షన్, లాక్ అప్ రూమ్, ప్రాపర్టీ/స్టోర్ రూమ్, రికార్డు రూమ్‌లను పరిశీలించారు. ఎఫ్ఐఆర్ ఇండెక్స్, కేసు డైరీలు, రిజిస్టర్లు, పలు రికార్డులను ▶ 2లో

సామరస్యమా..అవిశ్వాసమా.?

- మనస్తాపంతో సెలవుపై వెళ్లిన చైర్మన్
- చీరాల మున్సిపాలిటీలో అనిశ్చిత స్థితి
- చైర్మన్ పదవి కోసం పావులు కదుపుతున్న ముగ్గురు కౌన్సిలర్లు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గడిచిన రెండు నెలలుగా చీరాల మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో అధికార పార్టీకి మద్దతు పలుకుతున్న ఒక కౌన్సిలర్ కేంద్రంగా చోటుచేసుకున్న పరిమాణాలు పెరిగి పెద్దవై అనిశ్చితి పరిస్థితులకు దారితీశాయి. గత డిసెంబరు నెలలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఒక కౌన్సిలర్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావును ఉద్దేశించి చేసిన వాఖ్యలు కౌన్సిల్ సమావేశంలో రసాభాసకు దారితీశాయి. దీంతో ఛైర్మన్ సమావేశాన్ని అర్ధాంతరంగా వాయిదా వేశారు. ఈ విషయమై జనవరి నెలాఖరున జరిగిన కౌన్సిల్ సమావేశంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్ల మధ్య తీవ్రస్థాయిలో వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో ఛైర్మన్ సదరు కౌన్సిలర్‌ని మూడు నెలలు సస్పెండ్ చేశారు. అదే సమయంలో కౌన్సిల్ సమావేశానికి హాజరైన స్థానిక శాసన సభ్యులు ఎం.మాలకొండయ్య మాట్లాడుతూ పట్టణాభివృద్ధే ధ్యేయంగా అందరం కలసి కట్టుగా ముందుకు సాగాల్సి ఉందన్నారు. ఇదే ఆలోచనతో అందరినీ కలుపుకొని వెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో పట్టణాభివృద్ధికి మరిన్ని నిధులు రానున్నాయని, ఆవేశాలకు లోనుకాకుండా, సమస్యలు లేకుండా సభను సజావుగా జరపాలని, దూరదృష్టితో వ్యవహరించాలని కోరారు. జరిగిన పొరపాట్లను సరిదిద్దుకోవాలన్నారు. అప్పటికే వైసిపి కౌన్సిలర్లు హాలు నుంచి వెళ్లిపోవడంతో సమావేశాన్ని అరగంట పాటు వాయిదా వేసిన ఛైర్మన్ తన ఛాంబర్‌లో కౌన్సిలర్‌లతో చర్చించారు. ఎమ్మెల్యే మాట మేరకు సామరస్యంగా వ్యవహరించాలన్నది ఛైర్మన్ అంతరంగం అయినప్పటికీ ఒకరిద్దరు కౌన్సిలర్లు ఇందుకు అంగీకరించకపోవడంతో తిరిగి సభలోకి వచ్చిన ఛైర్మన్ తనపై అనుచిత వాఖ్యలు చేసిన సదరు కౌన్సిలర్ ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేదంటూ సభను మరోసారి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు. సామరస్యంగా వెళదామని తాను చెబుతున్నప్పటికీ గౌరవం లేని కుర్చీ తనకెందుకంటూ ఛైర్మన్ వెళ్ళిపోవడంతో ఎమ్మెల్యే కొండయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛైర్మన్ వరుసగా తప్పులు చేస్తున్నారని, ఇక జరగాల్సింది అవిశ్వాస తీర్మానం పెట్టడమే అని ఎమ్మెల్యే కౌన్సిల్ హాలులోనే ప్రకటించారు. దీంతో వైసిపి తరఫున గెలిచి అధికార టిడిపికి మద్దతు తెలుపుతున్న కౌన్సిలర్లు ముగ్గురు తాము ఛైర్మన్ అయ్యేందుకు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.

ఎమ్మెల్యే కొండయ్య ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం పెడతామని ప్రకటించిన అనంతరం పరిణామాలు వేగంగా మారాయి. చీరాలలో ఉన్న నేతలు అత్యధికులు టిడిపికి చెందినవారే అయినందున వారందరితో ఛైర్మన్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్న క్రమంలో వారు జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం కోసం రాజీ మార్గాన్ని సూచించినట్లు తెలుస్తోంది. అటు కౌన్సిలర్ సస్పెండ్ విషయం, ఇటు ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం రెండూ లేకుండా అందరు సామరస్యంగా ముందుకు వెళ్ళే ▶ 3లో

'చంద్రబాబు' స్థలం

కబ్జాపై విచారణ

- పోలీసులకు టిడిపి నేతల ఫిర్యాదు
- రంగంలోకి దిగిన ఉన్నతాధికారులు

చంద్రబాబు పేరుతో ఉన్న స్థలంలో హెచ్చరిక బోర్డు పెట్టిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-బాపట్ల

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరు మీద బాపట్లలో ఉన్న తొమ్మిదిన్నర సెంట్లు స్థలాన్ని అక్రమ రిజిస్ట్రేషన్‌ల ద్వారా కొట్టేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. బాపట్ల పట్టణం శ్రీనివాసనగర్ కాలనీలో సర్వే నెంబరు 969/1లో దాదాపు తొమ్మిదిన్నర సెంట్ల స్థలాన్ని 2000 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బాపట్లకు చెందిన ముప్వా సుబ్బారావు తెలుగుదేశం పార్టీకి విరాళం కింద అప్పటి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పేరు మీద బాపట్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. అప్పుడు రూ.లక్షల్లో ఉన్న ఈ స్థలం విలువ పదేళ్ల తర్వాత రూ.కోట్లకు చేరుకుంది. 2010లో దీని మీద అనేకమంది కన్నేశారు. 2010 నుండి జరుగుతున్న వ్యవహారాన్ని పరిశీలిస్తే.. అనేకమంది ఆరు, ఏడు సార్లు పైగా దీనిని నరసరావుపేట రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలుస్తోంది. పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ సత్యానందం అనే వ్యక్తి ఆ స్థలానికి నకిలీ పత్రాలు సష్టించి విక్రయించాడు. అప్పట్లో అంశం వెలుగులోకి రావడంతో అతనిపై కేసు నమోదు చేసి పోలీసులు జైలుకు పంపారు. తాజాగా అదే స్థలాన్ని మూడు సెంట్లు, మూడున్నర సెంట్లు, రెండున్నర సెంట్లు విడగొట్టి నకిలీ హక్కు పత్రాలు సష్టించి 2010 నుంచి నేటి వరకు ఐదు రిజిస్ట్రేషన్లు చేశారు. 2023లో మున్సిపల్ కార్యాలయంలో ఈ స్థలానికి బాపట్ల మండలం కొత్తవాడరేవుకు చెందిన నక్కా సత్తార్‌రెడ్డి పేరిట పన్ను వేయించుకున్నారు. మొత్తంగా చేతులు మారుతూ వచ్చిన ఈ స్థలానికి ఐదుగురు సభ్యులతో కూడిన ముఠా నకిలీ పత్రాలు సష్టించి అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేయించినట్లు వెల్లడైంది. 2024లో రేపల్లెకు చెందిన వ్యాపారి సోమిశెట్టి చిన్న చంద్రశేఖర్‌కు నకిలీ పత్రాల ద్వారా విక్రయించి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేశారు. భూకబ్జాదారులు తాజాగా ఒక బ్యాంకులో రుణం కోసం వెళ్లినప్పుడు ఈ గుట్టు కాస్త రట్టయింది. మొత్తం ఆరా తీస్తే ఈ స్థలం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేరు మీద రిజిస్ట్రేషన్ అయి ఉందని ▶ 2లో

రాష్ట్ర మహాసభల సందర్భంగా నెల్లూరులో ర్యాలీలో పాల్గొన్న సిపిఎం ప్రకాశం జిల్లా ప్రతినిధులు

సిపిఎం రాష్ట్ర కమిటీలో

ఇద్దరికి చోటు

షేక్ మాబు

జివి.కొండారెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సిపిఎం రాష్ట్ర కమిటీలో ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరికి చోటు దక్కింది. నెల్లూరులో ఈ నెల ఒకటో తేదీ నుంచి సిపిఎం 27వ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. చివరి రోజు బుధవారం నాడు ఆ పార్టీకి నూతన రాష్ట్ర కమిటీ ఏర్పడింది. రాష్ట్ర కార్యదర్శిగా వి.శ్రీనివాసరావు ఏకగ్రీవంగా మళ్లీ ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీలో పార్టీ ప్రకాశం జిల్లా కార్యదర్శి షేక్ మాబుకు చోటు దక్కింది. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి పార్టీ రాష్ట్ర కమిటీకి ఆహ్వానితులుగా ఎంపికయ్యారు. రాష్ట్ర మహాసభల నేపథ్యంలో సోమవారం సాయంత్రం నెల్లూరులో జరిగిన ర్యాలీ, బహిరంగ సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె.మాబుతో పాటు జి.వి.కొండారెడ్డి, పూనాటి ఆంజనేయులు, సయ్యద్ హనీఫ్, కంకణాల ఆంజనేయులు, ఒంగోలు నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు, కంకణాల రమాదేవి, జై.జయంతిబాబు, పి.కల్పన, సిహెచ్.వినోద్, బి.రఘురామ్, నగర కార్యదర్శివర్గ సభ్యులు, సిహెచ్ రమేష్, తంబి శ్రీనివాసులు, నగర నాయకులు టి మహేష్, సయ్యద్ హుస్సేన్, సిహెచ్ రాంబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాంకేతికత అందిపుచ్చుకొని కేసులు ఛేదించాలి

(మొదటిపేజీ తరువాయి)

తనిఖీ చేశారు. స్టేషన్ పరిధిలో నేర మరియు శాంతి భద్రతల పరిస్థితి, నమోదైన కేసుల వివరాలను తెలుసుకొని వాటి ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. పెండింగ్ కేసుల దర్యాప్తు, పురోగతి అడిగి తెలుసుకున్నారు. విచారణ దశలో ఉన్న గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసులు, దీర్ఘకాలంగా కేసులు పెండింగ్ లో ఉండుటకు గల కారణాలను సమీక్షించి, క్వాలిటీ ఆఫ్ ఇన్విస్టిగేషన్‌తో కేసుల్లో విచారణ వేగవంతం చేయడానికి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా నేరాలు నమోదవుతున్న ప్రాంతాల్లో అధికంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కషి చేయాలన్నారు. దొంగతనాల నివారణకు రాత్రి సమయాల్లో పటిష్ట బీట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అసాంఘిక/చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దష్టి సారిస్తూ వాటిని అరికట్టాలని సూచించారు. రోడ్డుప్రమాదాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకుంటూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేపట్టాలన్నారు. తీర ప్రాంతాల్లో పటిష్ట గస్తీ ఉంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతి భద్రతల సమస్యలు చోటు చేసుకోకుండా ఖచ్చితమైన నిఘా వ్యవస్థను అభివద్ధి చేసుకోవాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల కట్టడిపై ప్రత్యేక దష్టి పెట్టి వాటిని అరికట్టాలని, పాత నేరస్తులు రిపీటెడ్ అఫెండర్స్‌పై నిఘా ఉంచాలన్నారు. పెట్టీ కేసులను నమోదు చేయాలని, రోడ్డు సేఫ్టీ నియమాలు, సైబర్ నేరాలు, చట్టాలపై ప్రజలకు విస్తతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే బాధితులకు పూర్తి భరోసా ధైర్యాన్నిచ్చేలా పోలీసు అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదగా మెలగాలని, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించినప్పుడు ఎలాంటి నేరాలు జరగకుండా, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం అందించవచ్చని ఐజి సూచించారు. గుంటూరు రేంజ్ ఐజి వెంట అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్‌పి ఆర్ శ్రీనివాసరావు, ఒంగోలు టూ టౌన్ సిఐ ఎం.శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, ఒంగోలు వన్‌టౌన్ సిఐ నాగరాజు, ఎస్‌సి, ఎస్‌టి సిఐ సుబ్బారావు, ఎస్‌ఐలు, సిబ్బంది ఉన్నారు.

'చంద్రబాబు' స్థలం కబ్జాపై విచారణ

(మొదటిపేజీ తరువాయి)

తెలిసి బ్యాంకు అధికారులు ఖంగుతిన్నారు. సమాచారం అందుకున్న తెలుగుదేశం పార్టీ వర్గాలు మేలుకొని అత్యవసరంగా స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. టిడిపికి చెందిన స్థలాన్ని అక్రమంగా విక్రయించిన వ్యవహారం 41 రోజుల తర్వాత బాపట్ల ఎమ్మెల్యే నరేంద్రవర్మ దష్టికి వచ్చింది. నిందితులపై టిడిపి నాయకులు బాపట్ల పట్టణ పోలీస్‌స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు. బాపట్లలో చంద్రబాబు పేరిట ఉన్న స్థలాన్ని కొట్టేసిన వైనం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పోలీసు, రెవిన్యూ యంత్రాంగం దీనిపై యుద్ధ ప్రాతిపదికన విచారణ చేపడుతున్నారు. ఉన్నతాధికారులు కూడా రంగంలోకి దిగారు.

IN THE COUNT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION)COURT, BAPATLA.

I.P. No.13/23

Between:

వణుకూరు సామ్రాజ్యం వగైరాలు......Petitioners.

And

ఇక్కుర్తి కృష్ణ కిషోర్, వగైరాలు ....Respondents.

I.P. NOTICE.

పై నెంబరు I.P.లో Respondents పై పిటీషనర్స్ creditor I.P. దాఖలు చేయగా, శ్రీకోర్టు వారు I.P. నోటీసు జారీచేయమని ఉత్తర్వులు ఇచ్చి యున్నంతలో, Respondents కు పిటీషనర్స్ పలుమార్లు I.P నోటీసు బత్తా చెల్లించి యున్నారు, సదరు I.P నోటీసు బత్తా ను సదరు Respondents తీసుకొనక కావాలని కాలయాపన చేయుచున్నంతలో సదరు బత్తా Respondents ఎక్కడ ఉంటున్నారో తెలియదు, అని రిటర్న్ అయినందున శ్రీ కోర్టు వారు పేపరు పబ్లికేషన్ ద్వారా సదరు I.P నోటీసు ను Respondents కు జారీచేయమని ఉత్తర్వులు మంజూరు చేసియున్నారు.కావున పై నెంబరు I.P లో 2వ Respondent అయిన Dasari Padmaja, W/o. Nagaraju, R/o. Door No.1-28-451, Chirala Town & Mandal, Bapatla District, అను వారు పై కోర్టు వారి ఎదుట ది.21-02-2025 న ఉదయం 10:30 గం లకు ప్రత్యక్షముగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీయొక్క అభ్యంత రములు తెలుపుకోవలెను, లేనియెడల మీ పరోక్ష ములో సదరు I.Pని శ్రీ కోర్టు వారు తీర్మానించె దరు, అని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా తేది : 21-02-2025

ఇట్లు,

Bhima Leela Krishna,
Advocate, Bapatla-522101.
Cell No : 9440084690.

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No: 262/2024
IN
E.P. No: 18/2010
IN
O.S.No:9/1982

గాలం వెంకటేశ్వర్లు (Died) మరియు ఇతరులు
...... పిటిషనర్స్ / డి.హెచ్.ఆర్స్
మరియు
కొప్పరపు రామ బ్రహ్మానందరావు (Died) మరియు ఇతరులు... రెస్పాండెంట్స్ / జె.డి.ఆర్స్ & ప్రపోస్డ్ రెస్పాండెంట్స్

To
రెస్పాండెంట్స్ **23 & 24**
1) కూలి లావణ్య D/o లేటు రమేష్ (R-23)
2) కూలి శ్రీనివాసరావు S/oలేటుపెద్దబాబు(R-24)
వైదన (గ్రామం), బల్లికురవ (మండలం)
బాపట్ల (జిల్లా)

పై నంబరు దావాలో పిటిషనర్స్ దాఖలు చేసిన పిటిషన్ గురించి మీకు ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల మీరు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని తేది17-02-2025న ఉదయం 10.30 గం.లకు కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయమై మీపరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి — పంచాగ్నుల రమేష్
తేది :01-02-2025 — పిటిషనర్స్ తరపు అడ్వకేటు, అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No : 263/2024
IN
E.P.No: 18/2010
IN
O.S.No :9/1982

గాలం వెంకటేశ్వర్లు (Died) మరియు ఇతరులు
...... పిటిషనర్స్ /డి.హెచ్.ఆర్స్
మరియు
కొప్పరపు రామ బ్రహ్మానందరావు (Died) మరియు ఇతరులు... రెస్పాండెంట్స్ / జె.డి.ఆర్స్ & ప్రపోస్డ్ రెస్పాండెంట్స్

To
రెస్పాండెంట్స్ **29 & 30**
1) కూలి శ్రీకాంత్ S/o లేటు చిన్నబాబు(R-29)
2) కూలి రాజేశ్వరి D/o లేటు చిన్న బాబు (R-30)
వైదన (గ్రామం) బల్లికురవ (మండలం),
బాపట్ల (జిల్లా)

పై నంబరు దావాలో పిటిషనర్స్ దాఖలు చేసిన పిటిషన్ గురించి మీకు ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల మీరు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని తేది 17-02-2025న ఉదయం 10.30 గం.లకు కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేని యెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి — పంచాగ్నుల రమేష్
తేది 01-02-2025 — పిటిషనర్స్ తరపు అడ్వకేటు, అద్దంకి

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No: 264/2024
IN
E.P.No: 18/2010
IN
O.S.No :9/1982

గాలం వెంకటేశ్వర్లు (Died) మరియు ఇతరులు
...... పిటిషనర్స్/డి.హెచ్.ఆర్స్
మరియు
కొప్పరపు రామ బ్రహ్మానందరావు (Died) మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్ / జె.డి.ఆర్స్ & ప్రపోస్డ్ రెస్పాండెంట్స్

To
రెస్పాండెంట్స్ **31 & 32**
1) కూలి సుజాత W/o లేటు శ్రీనివాసరావు(R-31)
2) కూలి అవినాష్ S/oలేటు శ్రీనివాసరావు(R-32)
వైదన (గ్రామం), బల్లికురవ (మండలం),
బాపట్ల (జిల్లా)

పై నంబరు దావాలో పిటిషనర్స్ దాఖలు చేసిన పిటిషన్ గురించి మీకు ఏమైనా ఆక్షేపణలు యున్న యెడల మీరు స్వయముగా గాని, అడ్వకేటు ద్వారా గాని తేది 17-02-2025న ఉదయం 10.30 గం. లకు కోర్టు వారి ఎదుట హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానం చేయుదురని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //

అద్దంకి — పంచాగ్నుల రమేష్
తేది 01-02-2025 — పిటిషనర్స్ తరపు అడ్వకేటు, అద్దంకి

మహారాజశ్రీ
మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఏ. 382/2024
ఇన్
ఐ.పి. 37/2017

బీసా సంపత్‌కుమార్ .... ప్రపోజ్డ్ పిటీషనర్
వర్సెస్
1) బచ్చు క్రిష్ణయ్య మరియు ఇతరులు
.... రెస్పాండెంట్లు

ఆర్-8,
కశ్శెట్టి బాల వెంకట కొండలరావు
తండ్రి: లక్ష్మి కొండలరావు
నివాసం: డోర్ నెం: 7-133, గాంధీ బజారు
మార్కాపురం టౌన్ మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఐ.పి. 37/2017లో బీసా సంపత్‌కుమార్‌ను 8వ పిటీషనర్‌గా చేర్చుట కొరకు ఐ.ఏ. 382/2024 పిటీషన్‌ను దాఖలు చేయగా కోర్టు వారు నీకు నోటీసులు జారీ చేయగా, నోటీసులు ముట్టని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున తేదీ: 20-02-2025న ఉదయం 10:30 గంటలకు నీవు స్వయంగా లేదా వకీలు ద్వారా కానీ కోర్టులో హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 20-02-2025

ఇ.శారద,
అడ్వకేట్, మార్కాపురం.

ORDER-21 RULE-64 & 66 CPCNOTICE
IN THE COURT OF THE JUDGE SENIOR CIVIL JUDGE AT CHIRALA
EP No. 22/2022
in
OS No. 76/2015

Between
Bhoganadham Venkata Subrahmanyam (died) &others ...DHRS
and
The Indian Cashews Rep. by its partner and others .... JDRS

To
Javvaji Lakshminarayana,
S/o Chinni, Age 55 Years, Business,
R/o 9-126, Library Road,
Vetapalem, Bapatla District.

NOTICE

WHEREAS the above mentioned suit, the decree holder, has applied for sale of immovable property, you are hereby informed that the 7th day of February, 2025 has been fixed for settling the terms of proclamation of sale.Please take notice that the Execution Petition is posted for your appearance on the 7th day of February, 2025 at 10-30 AM. In default, the Hon'ble court will be heard and determined in your absence.

// By Court order //

BOYINA RAMESH BABU
ADVOCATE FOR DHRS
CHIRALA,
ADVOCATE
PERLA, CHIRALA

మహారాజశ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం : 6/2020

బిట్వీన్ :
జంపు ఆంజనేయులు ... వాది
మరియు
నాగ బోయిన నాగభూషణం ... ప్రతివాది

టు
నాగబోయిన నాగభూషణం
తండ్రి సుబ్బారావు, మేదరమెట్ల (గ్రామము)
కొరిశపాడు (మండలం), బాపట్ల (జిల్లా)

పై నెంబరు ఓఎస్ 6/2020లో వాది, ప్రోనోటు వగైరా పరిహారముల నిమిత్తం మీపై దావా దాఖలు చేసి యున్నందున సదరు దావా లో మీకు ఎన్నిసార్లు కోర్టు ద్వారాను, రిజిస్టర్ పోస్టు ద్వారాను నోటీసులు పంపినను అవి జారీ కాబడి ఉండలేదు. కావున శ్రీ కోర్టు వారి అనుమతితో మీకు సమను, పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియజేయడమైనది. ఇందును గురించి మీకేమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తేదీ 07-03-2025 ఉదయం గం 10-30 ని. లకు పై కోర్టు వారి ఎదుట మీరు హాజరై లిఖితపూర్వకముగా తెలుపుకొనునది. లేనియెడల పై విషయమును మీ పరోక్షముగా తీర్మానించబడునని మీకు తెలియ జేయడమైనది.

// శ్రీ యుత కోర్టువారి అనుమతితో //

అద్దంకి
తేది : 03-02-2025

బి.రామకోటయ్య, బిఏ,బిఎల్
వాది తరుపున అడ్వకేట్
సెల్: 9985049244

మహారాజశ్రీ ఒంగోలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS No : 230/2021

పొట్టేళ్ల జయమ్మ .... వాది
మరియు
వడ్డెబోయిన హనుమాయమ్మ మరియు ఇతరులు
... ప్రతివాదులు

To
D1) వడ్డెబోయిన హనుమయమ్మ,,
భర్త లేటు వడ్డెబోయిన సుబ్బారెడ్డి, పొదవారిపాలెం,
పొందూరు గ్రామం, టంగుటూరు మండలం,
ప్రకాశం జిల్లా.
D2) వడ్డెబోయిన అశోక్ రెడ్డి,
తండ్రి లేటు సుబ్బారెడ్డి, పొదవారిపాలెం,
పొందూరు గ్రామం, టంగుటూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ గల దావా నందు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపియున్ననూ మీకు జారీ కానందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీ హాజరు నిమిత్తం తేది. 06-02-2025 న వాయిదా అయిఉన్నది. ఆ రోజున ఉదయం 10-30 ని.లకు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీఆక్షేపణలు తెలియజేయ గలరు లేనిచో మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు
తేది: 03-02-2024 — ఇట్లు

ఉడుతా రవికుమార్
న్యాయవాది, ఒంగోలు

దేవదాయ ధర్మదాయ శాఖ : ఆంధ్ర ప్రదేశ్

శ్రీ భైరవేశ్వరస్వామి వారి దేవస్థానము

భైరవకొన,అంబవరం, కొత్తపల్లి(గ్రా),సి.యస్.పురం(మం),ప్రకాశం జిల్లా..

సీల్డు టెండర్లు కొరకు ప్రకటన

టెండరునోటీసు 01/2024 - 2025, తేది : 01-02-2025.

ప్రకాశం జిల్లా, సి.యస్.పురం మండలం,అంబవరం కొత్తపల్లి గ్రామము, భైరవకొనలో వేంచేసియున్న శ్రీ బైరవేశ్వరస్వామి వారి దేవస్థానములో తేది. 26.02.2025న జరగు శ్రీస్వామి వారి మహాశివరాత్రి మహెూత్సవములకు ఈ క్రింద పేర్కొనబడిన ఐటములు సప్లైచేయుటకు సీల్డుటెండర్లు కోరడమైనది.

1. ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ, మైకులు ఏర్పాటు చేయుటకు,
2. గుడ్డ పందిర్లు, షామియానాలు, హైరర్స్ సామానులు, స్టీలు బల్లలు, నీళ్ళ డ్రమ్ములు వగైరాలు సప్లై చేయుటకు,
3. బ్రహ్మోత్సవముల సందర్భముగా పుష్పములు సరఫరా, గుడి అలంకరణ.
4. పెయింటింగ్ మరియు కలరింగ్ వేయుట (మెటీరియల్ & లేబర్ చార్జీలు),
5. భక్తుల సౌకర్యార్ధం ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేయుటకు,
6. పార్కింగ్ ప్లేస్ క్లియరెన్స్, జంగిల్ క్లియరెన్స్ మరియు వివిధ మరమ్మతుల నిమిత్తము (మైనర్ వర్క్స్)
7. ఎన్.యం.ఆర్ & సానిటేషన్ సిబ్బందిని సరఫరా చేయుట,

సీల్డుటెండర్లు ఫామ్స్‌ను తేది.10-02-2025న మధ్యాహ్నం 12.00 గంటల వరకు స్వీకరించి, అదేరోజు మధ్యాహ్నం 2.00గంటలకు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో కార్యనిర్వాహణాధికారి వారిచే సీల్డు టెండర్లు తెరువబడును. దేవస్థానము కార్యాలయము పనిచేయు వేళలలో రూ.500/- చెల్లించి సీల్డుటెండర్లు ఫామ్స్‌ను పొందగలరు. పూర్తి చేసిన సీల్డుటెండరు పామ్స్ ను తేది.10-02-2025 సోమవారం మధ్యాహ్నం 12.00 గంటల లోపల 1వ ఐటమ్ నుండి 2వ ఐటమ్ వరకు రూ.10,000/- 3వ ఐటమునకు రూ.5,000/-, 4వ ఐటమ్ నుండి 7వ ఐటమ్ వరకు రూ.2,000/- చొప్పన నగదు లేదా దేవస్థానము పేరు మీద డి.డి తో జతపరచి దేవస్థానము కార్యాలయము నందు ఇవ్వవలెను. ఐటము నెం.1,2 లను కోట్ చేయువారు షాప్ పేరుతొ అకౌంటు ఉండవలెను. మరిన్ని వివరములకు దేవస్థానము కార్యాలయములో సంప్రదించి తెలుసుకొనగలరు.

భైరవకొన — కార్యనిర్వహణాధికారి
తేది:01-02-2025 — సెల్ : 7330748208

70 బస్తాల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-ముండ్లమూరు

రేషన్ షాపు నుంచి అక్రమంగా తరలిస్తున్న 70 బస్తాల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్న సంఘటన ముండ్లమూరులో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ముండ్లమూరు రేషన్ షాపు నుంచి 70 బస్తాల రేషన్ బియ్యాన్ని ఆటోలో లోడ్ చేసి వినుకొండ తరలిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న ముండ్లమూరు పోలీసులు మండలంలోని తమ్మలూరు గ్రామం వద్ద బియ్యం ఆటోను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ రాధాకృష్ణకు అప్పగించారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనం

పేదలకు పంచకుండా అక్రమంగా తరలింపు..

మండలంలో ప్రతినెలా పేదల బియ్యం అక్రమంగా రైస్ మిల్లులకు తరలుతున్నాయని, డీలర్లు పేదలకు పంచాల్సిన బియ్యాన్ని పంచకుండా కేజీ రూ.10 చొప్పున నగదు చెల్లించి బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కంప్యూటర్ కాటాలో కాటా వేయకుండా తక్కెడ కాటాలో వేసి 10 కేజీలకు బియ్యానికి మూడు కేజీలు తగ్గించి కొలతలలో తేడా చేస్తున్నట్లు కార్డుదారులు వాపోతున్నారు. అడిగే వారే లేరని ఏమిటి అని అడిగితే ఇన్‌ఛార్జి మా బంధువని, నన్ను ఏమీ చేయలేరని చెబుతున్నారు. అధికారులకు తెలియజేసినా 6ఎ కేసు నమోదు చేసి తూతూ మంత్రంగా చేతులు దులిపేసుకుంటున్నారు. మండలంలో 31 రేషన్ షాపు షాపులు ఉండగా 29 రేషన్ షాపుల్లో ఆటోల ద్వారా బియ్యం ఇస్తున్నారు. ముండ్లమూరు పెదరాయుడు పాడు గ్రామాలలో మాత్రం డీలర్ల వద్దకే వెళ్లి బియ్యం తీసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఇదేమని ప్రశ్నిస్తే దర్శి ఇంచార్జి మా బంధువేనని, ఎవరు ఏమీ చేయలేరని బెదిరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ముండ్లమూరు, పెదరావిపాడు గ్రామాలలో ఆటోల ద్వారా బియ్యం పంపిణీ చేయాలని, కార్డుదారులు కోరుతున్నారు.

గాలిలోకి కాల్పులు జరుపుతున్న పోలీసులు

గాయపడిన కానిస్టేబుల్ మృతి

అధికార లాంఛనాలతో అంత్యక్రియలు

ప్రజాశక్తి-కొమరోలు

కొమరోలు మండలం పుల్లారెడ్డిపల్లి గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న పుల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ బాలు ఉగ్ర ఆదివారం మృతి చెందారు. దొనకొండలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న బాలు ఉగ్ర జనవరి 19న రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అప్పటి నుంచి 14 రోజులపాటు మృత్యువుతో పోరాడి ఆదివారం తుదిశ్వాస విడిచాడు. బాలు ఉగ్ర స్వగ్రామమైన పుల్లారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం అంత్యక్రియలు జరిగాయి. అధికార లాంఛనాలతో గ్రామస్తుల అశ్రు నయనాల మధ్య అంత్యక్రియలు పూర్తి చేశారు. గ్రామంలో ఎంతో మంచివాడిగా గుర్తింపు పొందిన బాలు ఉగ్ర మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ కార్యక్రమంలో కొమరోలు మండల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్యారెన్ దగ్ధం

ప్రజాశక్తి-కొండపి

మర్రిపూడి మండలం సన్నమూరు గ్రామానికి చెందిన కొల్లా రామనరసింహం, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మొండా రమణమ్మలకు చెందిన బ్యారెన్‌లో అల్లిక కర్ర మొద్దుగొట్టంపై పడటంతో మంటలు చెలరేగాయి. వెంటనే స్థానికులు కొండపి అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం ఇవ్వడంతో సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. సుమారు రూ.2.75 లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు అగ్నిమాపక అధికారి వెంకటరావు తెలిపారు.

అర్జీల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-మద్దిపాడు

మీకోసంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి త్వరితగతిన కృషి చేస్తున్నట్లు తహశీల్దార్ సుజన్ కుమార్ తెలిపారు. మండల కేంద్రమైన మద్దిపాడులోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం మీకోసం కార్యక్రమం నిర్వహించారు. భూ సమ స్య పరిష్కారం కోరుతూ ఐదు అర్జీలు వచ్చాయని వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని చెప్పారు.

అయోడిన్‌పై అంగన్‌వాడీలకు శిక్షణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

మాట్లాడుతున్న సిడిపిఓ మల్లీశ్వరి

ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం శింగరాయకొండ మండలంలోని అంగన్‌వాడీ సిబ్బందికి అయోడిన్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సిడిపిఓ మల్లీశ్వరి, సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతు సంస్థ నుంచి ప్రకాశం జిల్లాలో సుమారుగా 40 గ్రామాలలో ఉన్న వయోజన బాలలు, గర్భిణీ, బాలింతలు మరియు ఇతర స్త్రీలకి అయోడిన్ మరియు ఆరోగ్యకర ఆహారపు అలవాట్లు మీద అవగాహన కార్యక్రమాలు తమ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే వీధి నాటకాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా 40 గ్రామాలలో అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలకు ట్రైనర్‌గా రిమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రదీప్ కుమార్ అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలు, అయోడిన్ లోప నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఆశా కార్యకర్తలు, సంస్థ సిబ్బంది బాపట్ల దివ్య, రంగలక్ష్మి, అరుణ జ్యోతి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

ద్విచక్రవాహనదారుడికి గాయాలు

ప్రజాశక్తి-కొండపి

మృతి చెందిన మాలకొండయ్య

రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని బైక్ ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన కొండపి మండలంలోని పెరిదేపి దగ్గర చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పచ్చవ గ్రామానికి చెందిన మంచాల మాలకొండయ్య (62) పొగ తోటలలో సేద్యం నిమిత్తం పెరిదేపిలో ఉంటున్నాడు. సోమవారం సాయంత్రం అరక నుంచి ఇంటికి వస్తుండగా మిట్టపాలెం గ్రామానికి చెందిన దర్శాసి శివ బైక్‌పై వెనుక నుంచి వస్తూ మాలకొండయ్యను ఢీకొట్టాడు. దీంతో ఇద్దరూ రోడ్డుపై పడ్డారు. దర్శాసి శివకు తలకు తీవ్రగాయాలు కాగా, మాలకొండయ్యకు కాలికి తీవ్రగాయాలు అయ్యాయి. ఇరువురిని ప్రైవేటు వాహనంలో కొండపి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక వైద్యం చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ఒంగోలుకు తరలించారు. ఒంగోలు రిమ్స్‌లో చికిత్స పొందుతుండగా మంచాల మాలకొండయ్య మృతి చెందాడు.

పట్టుబడిన ట్రాక్టర్లు

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

ప్రజాశక్తి-వేటపాలెం

వేటపాలెం బైపాస్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ వెంకటేశ్వర్లు సోమవారం ఉదయం తనిఖీలు నిర్వహించి డ్రైవర్ల వద్ద అనుమతి పత్రాలు లేని ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించే వారికి కఠినంగా శిక్షిస్తామని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

రోగులను పరీక్షిస్తున్న వైద్యురాలు

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని చీరాసుప్పలపాడు పంచాయతీ పరిధిలోని టి.అగ్రహారంలో పొద లింగయ్య జ్ఞాపకార్థం, ఎంపిటిసి పొద పవన్ ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 250 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 45 మందికి ఆపరేషన్‌లు అవసరమని నిర్ధారించారు. ఒంగోలు కిమ్స్ హాస్పిటల్‌లో వీరికి ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, ఈసిహెచ్ఎస్, రైల్వే ఇన్సూరెన్స్ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. ఈ క్యాంపులో ఆప్తమాలజిస్ట్ హైందవి, సాధారణ వ్యాధి నిపుణులు డాక్టర్ రామాంజనేయులు, కిమ్స్ హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

'చలో హైదరాబాద్'కు తరలిరావాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

హైదరాబాదులో ఈనెల 7వ తేదీన జరుగుతున్న 'లక్ష డప్పులు, వేల గొంతులు' కార్యక్రమానికి తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం శింగరాయకొండ సుందర్ నగర్ మాదిగ పల్లెలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈనెల 7వ తేదీన హైదరాబాదులో మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ఎల్బీ స్టేడియం నుంచి అసెంబ్లీ వరకు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా శింగరాయకొండ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మెత్తళ్ల రాజారాం మాదిగ మాట్లాడుతూ ప్రతి ఒక్క మాదిగ ఒక డప్పుతో రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసింగరావు మాదిగ, వర్ల దేవదాసు మాదిగ, రణమాల శేఖర్ మాదిగ, సుందర్ నగర్ యువకులు, గౌడ్ పేరు అనిల్ మాదిగ, చేవూరు శ్రీహరి మాదిగ, పొనుగోటి లాజర్ మాదిగ, మాదిగ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చలో హైదరాబాద్ పోస్టర్ రిలీజ్ చేశారు.

టంగుటూరులో..

టంగుటూరు: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7వ తేదీన జరిగే 'లక్ష డప్పులు' కార్యక్రమానికి మాదిగలు అంతా తరలి రావాలని ఉసిరిపాటి బ్రహ్మయ్య కోరారు. ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టంగుటూరు బస్టాండ్ సెంటర్లో అంబేద్కర్ బొమ్మ వద్ద వాల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి.సుదర్శనబాబు, బి.సాగర్, శిఖా చిట్టిబాబు, చుండి నరశింహం, రావి నూతల అజయ్ మాదిగ సోదరులు పాల్గొన్నారు.

సామరస్యమా..అవిశ్వాసమా.?

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపాదనలు చేసినట్లు చెబుతున్నారు. కౌన్సిల్‌లో నెలకొన్న ప్రతిష్టంభన వల్ల అజెండాలోని అంశాలు నిలిచిపోయి.. పట్టణాభివృద్ధి పనులపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున అధికారులు కూడా జోక్యం చేసుకొని చర్చలు జరిపారు. రెండు వైపుల నుంచి సానుకూల స్పందన రావడంతో కౌన్సిల్‌లో గొడవ జరిగిన మరుసటి రోజునే అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి మిగిలిపోయిన అంశాలను కౌన్సిల్‌లో పెట్టి ఆమోదించారు. అత్యవసర కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసిన ఛైర్మన్ జంజనం సమావేశం ప్రారంభానికి అర గంట ముందు తనకు ఆరోగ్యం సరిగ్గా లేదంటూ 45 రోజులు సెలవు పెట్టి ట్విస్ట్ ఇచ్చారు. దీంతో వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్‌బాబు కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.

కాగా ఎమ్మెల్యే కొండయ్య, ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావుల మధ్య దశాబ్దాలుగా రాజకీయాలతో సంబంధం లేకుండా మంచి స్నేహపూరిత వాతావరణం ఉంది. గడిచిన ఏడు నెలలుగా కలిసిమెలిసి ఉంటున్నారు. ఛైర్మన్‌ని టిడిపిలోకి రమ్మని పార్టీ నేతల నుంచి ఆహ్వానం ఉన్నప్పటికి ప్రస్తుతం వైసిపిలో ఉన్న తన గురువు కరణం బలరామకృష్ణమూర్తిని వదిలివెళ్లడం ఇష్టం లేక ఛైర్మన్ వైసిపిలో కొనసాగుతున్నారు. కరణం బలరాం త్వరలోనే టిడిపిలో చేరుతారన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఛైర్మన్ జంజనం కూడా భవిష్యత్ రాజకీయాలపై వేచి చూస్తున్నారు. అయితే సంవత్సర కాలం ఉన్న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులను ఆశిస్తున్న కొందరు కౌన్సిలర్లు జంజనంను ఎలాగైనా ఛైర్మన్ పదవి నుంచి దించాలన్న ధ్యేయంతో తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. వైసిపికి చెందిన నలుగురు కౌన్సిలర్లు కూడా టిడిపి నేతలకు అందుబాటులో ఉన్నట్లు చెబుతున్నారు. వైసిపికి చెందిన కౌన్సిలర్లు ఒకరిద్దరు తమ మాటే చెల్లాలంటూ ఛైర్మన్‌కు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ కరణం బలరాం, వెంకటేష్‌ల వద్ద పంచాయితీలు పెడుతున్నారు. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో మనస్తాపం చెందిన ఛైర్మన్ అనారోగ్యాన్ని కారణంగా చెబుతూ 45 రోజులు సెలవు పెట్టినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని పలు మున్సిపాలిటీల్లో వైసిపి ఛైర్మన్లు, వైస్‌ఛైర్మన్లపై అవిశ్వాస తీర్మానాలు పెడుతున్న నేపథ్యంలో చీరాల మున్సిపల్ రాజకీయం రసకందాయంలో పడింది. రానున్న రోజుల్లో కౌన్సిల్ సభ్యులు సామరస్యంగా వెళతారా..? లేక అవిశ్వాస తీర్మానానికి వెళతారా.? అనేది తేలాల్సి ఉంది.

కేన్సర్‌తో జాగ్రత్త..!

- రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార కేన్సర్లతో ప్రమాదం
- ముందుగా గుర్తిస్తే.. నివారణ సాధ్యమేనంటున్న వైద్యులు
- నేడు ప్రపంచ కేన్సర్ దినోత్సవం



ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మారిన జీవనశైలి, ఆహార అలవాట్లల్లో మార్పుల కారణంగా పురుషులు, మహిళలు వివిధ రకాల కేన్సర్లు గురవుతున్నారు. ఈ వ్యాధి ఎవరికి, ఎప్పుడు ఎలా వస్తుందో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. కేన్సర్ శరీరంలోని ఏ భాగంలోనైనా రావచ్చని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. క్యాన్సర్ పట్ల ప్రజలలో అవగాహన కలిగించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా ఫిబ్రవరి 4న ప్రపంచ కేన్సర్ దినోత్సవం నిర్వహిస్తోంది. వివిధ రకాల కేన్సర్లు, చికిత్సా విధానంపై ప్రజాశక్తి ప్రత్యేక కథనం...

కేన్సర్ వస్తే మరణం తప్పదనే రోజుల నుంచి నేడు అత్యాధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. ప్రాథమిక స్థాయిలో గుర్తించి వైద్యం అందిస్తే కేన్సర్ రోగి జీవిత కాలాన్ని మరింత పొడిగించే అవకాశాలు ఉన్నాయి. మహిళలలో రొమ్ము, గర్భాశయ ముఖద్వారా కేన్సర్లు అత్యంత ప్రమాదకరమని వైద్యులు చెబుతున్నారు. పురుషులు నోటి క్యేన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడుతున్నారు.

రొమ్ము కేన్సర్ కారణాలు

మహిళలలో ఎక్కువగా రొమ్ము క్యాన్సర్ వస్తుంది. ఆలస్యంగా 30 ఏళ్ళ తరువాత పిల్లలను కనటం, పిల్లలకు పాలు ఇవ్వకపోవటం, ఊబకాయంతో ఈ క్యేన్సర్ బారిన పడుతున్నారు. రొమ్ము కేన్సర్ సోకిందని తెలుసుకోవాలంటే మహిళలు ప్రతి 6 నెలలకొకసారి అద్దంలో తమ రొమ్ములను పరిశీలించుకోవాలి. గడ్డలు ఉన్నట్లుగా అనిపిస్తే వైద్యుని సంప్రదించి స్క్రీనింగ్ మెమోగ్రామ్ చేయించుకోవాలి. 50 ఏళ్ళు పైబడిన మహిళలు ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి మెమోగ్రామ్ చేయించుకోవాలి.

రొమ్ము కేన్సర్‌కు చికిత్సా విధానం :

రొమ్ము కేన్సర్‌కు అత్యాధునిక వైద్య విధానాలు అందుబాటులో ఉన్నాయి. కేన్సర్‌కు గురైన రొమ్ము తొలగించకుండా బ్రెస్ట్ ఆంకా ప్లాస్టీ రీకన్‌స్ట్రక్షన్ విధానంలో చికిత్స అందించవచ్చు. అవగాహన లేక కొంత మంది రొమ్ము తొలగించి చికిత్స అందిస్తున్నారు. రొమ్ము కేన్సర్‌కు గురైన మహిళలు కీమో థెరపీకి భయపడాల్సిన పని లేదు. కీమో థెరపీ చేయించుకుంటే 50 శాతం సర్జరీకి ఉపయోగ పడుతోంది. రొమ్ము కేన్సర్‌కు చికిత్స చేయించుకుంటే 10-20 ఏళ్ళ పాటు జీవితకాలం పొడిగించుకునే అవకాశాలు ఉన్నాయి.

గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్

మహిళలలో నెలసరి ఆగిపోయిన తరువాత బ్లీడింగ్ రావటం, 40 ఏళ్లు దాటిన మహిళలకు గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయి. లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించి చికిత్స తీసుకోవాలి. ఈ కేన్సర్‌ను పాప్సియర్ పరీక్ష ద్వారా నిర్ధారించవచ్చు.దీనికి కీమో థెరపీ, రేడియేషన్ థెరపీ చేయించుకోవాలి. రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ సోకిన వారు అత్యాధునిక వైద్య విధానాలు చేయించుకోవాలి. కీమో థెరపీ, రేడియేషన్ థెరపీ చేయించుకోవటానికి దూరంగా ఉండరాదు. కేన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవటంతో పాటు అనవసరంగా పెట్స్ స్కాన్‌కు తీయించుకోరాదు. కేన్సర్‌కు బయాప్సీ చేయించుకోవటం తప్పనిసరి.

జిజిహెచ్‌లో అందుబాటులో కేన్సర్ చికిత్స

ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కేన్సర్ చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నాయి. క్యాన్సర్ ప్రివెంటివ్ వార్డులో సర్జికల్ ఆంకాలజిస్ట్ ఆధ్వర్యంలో ప్రతి మంగళ, శుక్రవారాలలో ఓపి చూస్తున్నారు. జిజిహెచ్‌లో ఇప్పటికే క్యాన్సర్ సర్జరీలు విజయవంతంగా పూర్తి చేశారు.

కేన్సర్‌పై జిల్లావ్యాప్తంగా సర్వే..

డాక్టర్ బి.తిరుమలరావు,
ప్రీవెంటివ్ అంకాలజీ నోడల్ ఆఫీసర్, ఒంగోలు

ఓరల్, సర్వికల్, గర్భాశయం, రొమ్ము కేన్సర్లకు సంబంధించి జిజిహెచ్‌లో పరీక్షలు చేస్తున్నాం. దీనిపై డాక్టర్లకు, సిబ్బందికి ట్రైనింగ్ పూర్తయ్యింది. టీమ్‌ల వారీగా జిల్లావ్యాప్తంగా సర్వే నిర్వహిస్తున్నారు. అనుమానిత కేసులను మొదట పిహెచ్‌సిలో డాక్టర్ పరిశీలిస్తారు. తర్వాత జిజిహెచ్‌కు రిఫర్ చేస్తారు. కేన్సర్ ఉందో, లేదో జిజిహెచ్‌లో పరీక్షల ద్వారా నిర్ధారించే అవకాశముంది. కేన్సర్‌కు వైద్యం కూడా జిజిహెచ్‌లో అందుబాటులో ఉంది. అవసరమైన వారిని గుంటూరు ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేస్తాం..

ప్రాథమిక దశలో కేన్సర్లు గుర్తించాలి

డాక్టర్ ఏ.కిషన్ బాబు,
సర్జికల్ ఆంకాలజిస్ట్, జిజిహెచ్ ఒంగోలు

కేన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే సగటు జీవితాన్ని పెంచుకోవచ్చు. జిల్లాలో రొమ్ము, గర్భాశయ ముఖ ద్వార కేన్సర్లు అధికంగా వస్తున్నాయి. వీటిని అత్యాధునిక వైద్య విధానాలు అందుబాటులో ఉన్నాయి. జిజిహెచ్‌లో రెండు క్లిష్టమైన కేన్సర్ కేసులకు విజయవంతంగా సర్జరీలు చేశాం. ప్రతి మంగళ, శుక్రవారాలలో క్యాన్సర్ స్క్రీనింగ్ చేపట్టాం. ఎవరికైనా కేన్సర్ సంబంధించిన అనుమానాలు ఉంటే 9703123727 మొబైల్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చు.

కేశాలు దానం చేస్తున్న భవిష్య

కేన్సర్ బాధితులకు కేశాలు దానం

ప్రజాశక్తి - చీరాల

చదువు,(క్రీడల పట్లే కాకుండా సమాజ సేవలో ఆ విద్యార్థిని తీసుకున్న నిర్ణయం అటు అధ్యాపకులను, ఇటు తోటి విద్యార్థులను ఆలోచింపజేసింది. మంగళవారం అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవం సందర్భంగా తన పొడవాటి కేశాలను కత్తిరించి కేన్సర్ బాధితుల దానం చేసింది. హైదరాబాద్‌లోని కేన్సర్ సెంటర్‌కు పంపించింది. వివరాల్లోకి వెళితే.. చీరాల పట్టణంలోని విజ్ఞాన భారతి హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఒంటరి భవిష్య వినూత్నంగా ఆలోచించింది. అంతర్జాతీయ కేన్సర్ దినోత్సవం సందర్భంగా శిరోజాలు ఊడిన రోగుల కోసం భవిష్య తన 14 అంగుళాల కేశాలను కత్తిరించి అందించింది. ఈ సందర్భంగా భవిష్య మాట్లాడుతూ మహిళలకు కేశాలు అందమని తెలిపారు. మనిషి తమ ప్రమేయం లేకుండానే కేన్సర్ రోగం బారీన పడతారని తెలిపింది. మొదటి దశలోనే కేన్సర్‌ను గుర్తిస్తే చికిత్స ద్వారా నయం చేయవచ్చని తెలిపింది. కేన్సర్‌తో కేశాలు ఊడిపోయిన మహిళలకు చికిత్స నిమిత్తం హెయిర్ అందించాలని తాను ఐదేళ్లుగా జుట్టు పెంచినట్లు తెలిపింది. కేన్సర్ రోగుల కోసం శిరోజాలు అందించిన భవిష్యను ,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఆలయంలో పరిశీలిస్తున్న ఎస్ఐ భార్గవ్, అధికారులు

తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి - నగరం

మండల పరిధిలోని ధూళిపూడిలోనున్న శ్రీ తాళమ్మ తల్లి వీరమ్మ పేరంటాల తిరునాళ్ల ఈనెల 10, 11 తేదీల్లో నిర్వహిస్తున్నారు. అందులో ఎస్ఐ బండ్ల భార్గవ్ సోమవారం ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ఇఒ లక్ష్మీప్రసన్నతో మాట్లాడి ఏర్పాట్లను గురించి ఆరా తీశారు. అనంతరం తిరునాళ్లలో భాగంగా సిడి మానోత్సవం, జంగుబిల్లి ఆవు ఊరేగింపు సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు తిరునాళ్ల వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై గ్రామ పెద్దలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తిరునాళ్ల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా డ్రోన్ సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో తిరునాళ్ల నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ , ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బండలాగుతున్న ఎడ్ల జత

సత్తా చాటిన పంగులూరు ఎడ్ల జత

రెండు రాష్ట్రాల స్థాయిలో ద్వితీయ బహుమతి

ప్రజాశక్తి - పంగులూరు

పాత గుంటూరు జిల్లా నాదెండ్ల గ్రామంలో విగ్నేశ్వర స్వామి వార్షిక ఉత్సవాలు సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల స్థాయిలో ఎడ్లకు బండలాగుడు పోటీలు నిర్వహి ంచారు. ఈ పోటీల్లో పంగులూరు ఎడ్ల జత ద్వితీయ స్థానం సాధించింది. సోమవారం రాత్రి నిర్వహించిన పోటీలో పంగులూరు గ్రామానికి చెందిన గొట్టిపాటి రవికుమార్ యూత్ సారధ్యంలో చిలుకూరి నాగేశ్వరరావుకు చెందిన ఎడ్ల జత పోటీలో పాల్గొన్నాయి. పది క్వింటాళ్ల బండను 15 నిమిషాల్లో 39,023 అడుగుల లాగి ద్వితీయ స్థానంలో నిలిచాయి. పురుషోత్తపట్నంకు చెందిన ఎడ్ల జత 33 అడుగుల తేడాతో ప్రథమ స్థానాన్ని సాధించినట్లు తెలిసింది. రెండవ బహుమతి సాధించిన పంగులూరు ఎడ్ల జత గత సంక్రాంతి పండుగకు అన్నం బొట్లవారిపాలెంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలు, రెంటచింతలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలో ప్రథమ బహుమతిని సాధించినట్లు ఎడ్ల యజమాని చిలుకూరి నాగేశ్వరావు తెలిపారు.

విజేతలను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి -వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి షటిల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో విన్నర్‌గా నిలిచినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కళాశాల కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు సోమవారం తెలిపారు. ఒంగోలులోని డిఎ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఇటీవల ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్-2024 ఇటీవల నిర్వహించినట్లు తెలిపారు. అందులో భాగంగా జిల్లా స్థాయిలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ చూపి విశాఖ పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని విన్నర్స్‌గా నిలిచినట్లు కళాశాల ప్రధాన అధ్యాపకులు కె. జగదీశ్ బాబు తెలిపారు. ద్వితీయ సంవత్సరం డిప్లమా ఇసిఇ విభాగానికి చెందిన కావటి రిషి, ఇఇఇ విభాగానికి చెందిన ముక్కల సూర్య కిరణ్ ఈ పోటీల్లో పాల్గొని రాష్ట్ర జట్టు విజయానికి కృషి చేసినట్లు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాస రావు తెలిపారు. విజేతలను సోమవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డిప్యూటీ డైరక్టర్ కె. విజయభాస్కర రెడ్డి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి. రమణమూర్తి వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తడి నేలలతో ప్రకృతి పరిరక్షణ

ఘనంగా ప్రపంచ చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-కొండపి

చిత్తడి నేలలు.. ప్రకృతి పరిరక్షణకు నెలవు అని ఏపి ఎన్‌జిఎస్ ఒంగోలు డివిజన్ క్లస్టర్ కోఆర్డినేటర్ కె.ఉమా నాగ బ్రహ్మాచారి అన్నారు. ప్రపంచ చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ముప్పవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, డ్రాయింగ్ మరియు వ్యాసరచన పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమానాగ బ్రహ్మాచారి ఆధ్వర్యంలో జరిగింది. ఉమానాగబ్రహ్మాచారి మాట్లాడుతూ సముద్రం, నది తీరప్రాంతాలలో లోతు తక్కువ ఉండి ఎక్కువ కాలం నీటి నిల్వ ఉండే భూములను చిత్తడి నేలలంటారన్నారు. సముద్రతీరంలోని భూములు అలలు తాకిడికి దెబ్బతినకుండా ఈ చిత్తడి నేలలు అడ్డు కట్ట వేస్తాయని తెలిపారు. కావున ఈ నేలలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

దక్షిణాసియాలోనే చిత్తడి నేలలు ఎక్కువ ఉన్న దేశంగా మన భారతదేశం మొదటి స్థానంలో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఆర్.శ్రీదేవి, ఉపాధ్యాయులు బి.ప్రసాద్ రావు, గవిని శివశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: భూమిపై ప్రాణికోటి మనుగడకు చిత్తడి నేలలు ముఖ్యమని జిల్లా నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ కోఆర్డినేటర్ కాకి స్వర్ణలత పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఈదుమూడి హైస్కూల్‌లో ప్రపంచ చిత్తడి నేల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ నీటి వనరులు, మంచినీటికి అనుకూలంగా ఉన్న చిత్తడినేలలు భూమి ఉపరితలం నుంచి వ్యర్థాలను వడపోస్తా యని తెలిపారు. గ్రీన్ టీచరు ఎస్.కల్పన కుమారి మాట్లాడుతూ చిత్తడి నేలల ఉపయోగకరం వాటి ప్రాముఖ్యతను గురించి వివరించారు. హెచ్‌ఎం పి.శంకరరావు మాట్లాడుతూ చిత్తడి నేలల పరిరక్షణ మన భవిష్యత్తుకు రక్షణ అని తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ తదితర పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్.సాంబశివరావు, జి.శ్రీనివాసరావు, కె.శంకరరావు, బి.శ్రీనివాస రెడ్డి, ఎం.బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కష్టాల్లో చిన్నతరహా గ్రానైట్ యూనిట్లు

పెద్ద యూనిట్ల యజమానులు సహకరించాలి

రామతీర్థంలో యజమాని సంఘాల సమావేశం

ప్రజాశక్తి-చీమకుర్తి

ముడిరాయి దొరక్క, మార్కెట్ లేక చిన్నతరహాల గ్రానైట్ యూనిట్లు కష్టకాలంలో ఉన్నాయని పెద్ద గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానులు చిన్నతరహా పాలిషింగ్ యూనిట్లకు సహకరించాలని యజమానుల సంఘాల సంయుక్త సమావేశం కోరింది. సోమవారం రామతీర్థంలోని వీటిసి సమావేశం హాలులో జరిగిన చీమకుర్తి ఏరియా, ఆర్ఎల్‌పురం ఏరియా, బుధవాడ ఏరియా, ఏలూరు రోడ్డు ఏరియా గ్రానైట్ పాలు యజమానుల సంఘాల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పెద్ద గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల తరఫున వాటి మేనేజర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్న తరహా యూనిట్ల యజమానులు మాట్లాడుతూ ముడిరాయి దొరకక, మార్కెట్ లేక ఈపాటికి దాదాపు 100కు పైగా యూనిట్లు

సమావేశానికి హాజరైన యూనిట్ యజమానులు

మూతపడ్డాయని పేర్కొన్నారు. పరిమితికి మించి యూనిట్లు నెలకొల్పటం వల్ల ముడి రాయి దొరకటం దుర్లభంగా మారిందన్నారు. ముడిరాయి అధిక భాగం పెద్ద యూనిట్ల వారు తరలించుకుపోవడం వలన, చిన్న తరహా యూనిట్లకు కష్టసాధ్యంగా మారింది. పెద్ద యూనిట్ల వారు చిన్న యూనిట్ల నుంచి అన్‌పాలిష్ రాయిని కొనుగోలు చేసి పాలిష్ చేసుకోవాలన్నారు. ఇకనుండి చీమకుర్తి ప్రాంతంలో పెద్ద యూనిట్లు నెలకొల్పకుండా ప్రభుత్వం అనుమతులు ఇవ్వకుండా చిన్న యూనిట్ల వారిని కాపాడాలని కోరారు. గ్రానైట్ పరిశ్రమపై స్థానికంగా ఉండే ఎందరో నిరుద్యోగులు ఉపాధి పొందుతున్నారని, ప్రభుత్వం మరియు అధికారులు చిన్న తరహా పరిశ్రమలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఏరియా పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కాట్రగడ్డ రమణయ్య, నూకల సురేంద్ర కుమార్, ఎస్.కె.అహమ్మద్ భాష, కందిమల్ల గంగాధర్ రావు, సిహెచ్ మస్తాన్ రెడ్డి, అప్పలేహ, ఆర్ఎల్‌పురం ఏరియా యజమానుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మలినేని వెంకటేశ్వర్లు, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, బుధవాడ ఏరియా అధ్యక్షులు లగడపాటి శ్రీనివాసరావు, ఏలూరు రోడ్డు ఏరియా అధ్యక్షుడు సుబ్బారావు, రాధాకృష్ణ, చలపతి, ఆర్కే తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద సేవా సమితి వార్షికోత్సవం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

వివేకానంద సేవా సమితి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఈదుమూడి ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకుడు కె.శంకరరావు మాట్లాడుతూ సేవా సమితి తరుపున గత 30 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పరిరక్షణ కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు క్విజ్, పోటీలు, ఆటలు పోటీలు, టాలెంట్ టెస్ట్‌లు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పోలూరి శంకరరావు, ఉపాధ్యాయులు ఎం.బ్రహ్మారెడ్డి, ఎన్.సాంబశివరావు, బి.శ్రీనివాసరెడ్డి, జి.శ్రీనివాసులు, కె.స్వర్ణలత, ఎస్.కల్పనాకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కమిటీతో సంఘం జిల్లా అధ్యక్షుడు మండల మురళీకృష్ణ

కాకతీయ సేవా సమితి నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని ఉప్పుగుండూరులో కాకతీయ సేవాసమితి నూతన కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రాత్రి సేవాసమితి ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలు పేద విద్యార్థులకు చేయూత తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కువ సమయంలో ఉప్పుగుండూరులో కాకతీయ సేవాసమితి ఏర్పాటు చేసి సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన పొట్టేళ్ళు, ఎద్దుల పోటీలు ట్రాక్టరు రివర్స్, త్రాడులాగుట వంటి పోటీలు జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు వచ్చిందని పలువురు వక్తలు కొనియాడారు. అనంతరం ఉప్పుగుండూరు కాకతీయ సేవాసమితి నూతన కమిటీ అధ్యక్షులుగా కనగాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా నల్లూరి వెంకట మోహనరావు, కోశాధికారిగా కోట రమేష్ , ఉపాదక్షులుగా బెల్లం మురళీ, సహాయ కార్యదర్శులుగా నల్లూరి భాస్కరరావు, బెల్లం శేషయ్య, బెల్లం రాఘవయ్యలతో పాటు మరో 20 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అడ్వైజరీ కమిటీ సభ్యులుగా బెల్లం సీతారామయ్య, నార్నె నాగభూషణం, కొల్లా శ్రీనివాసరావు (కెఎస్ఆర్) గోగినేని నాగేశ్వరరావు, నన్నపనేని కోటేశ్వరరావు, ఉన్నం వెంకట్రావు తదితరులు వ్యవహరిస్తారని తెలిపారు.

సాగర కాలువలకు పెరిగిన నీటి విడుదల

ప్రజాశక్తి-చీమకుర్తి

రామతీర్థం రిజర్వాయర్ రెగ్యులేటర్‌కు తాత్కాలిక మరమ్మతులు అనంతరం కిందికి నీటి విడుదలను అధికారులు పెంచారు. సోమవారం రిజర్వాయర్ నుంచి దాదాపు 350 క్యూసెక్కులకు పైగా నీటిని వదులుతున్నారు. కారుమంచి కాలువకు 50 క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నారు. గత రెండు రోజులుగా కాలువల్లో నీటి ప్రవాహం తగ్గిన సోమవారం నుంచి పూర్తిస్థాయిలో విడుదల జరుగుతోంది. మంగళవారం నుంచి నీటి విడుదల పెంచటానికి సాగర్ అధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సాగర్ డీఈ గిరిబాబు, ఈఈ రామకృష్ణ, జేఈ పవన్‌లు నీటి విడుదల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రెగ్యులేటర్ మరమ్మతులు, నీటి విడుదల విషయంలో శ్రద్ధ వహించారు. సోమవారం చీమకుర్తి వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పాలడుగు వెంకటనారాయణ, చీమకుర్తి నీటి సం

కారుమంచి కాలువ రెగ్యులేటర్‌ను పరిశీలిస్తున్న వెంకటనారాయణ, సాగర్ అధికారులు

ఘం అధ్యక్షులు గోగినేని శ్రీనివాసరావు, పమిడి ప్రసాదు, పుట్ట శ్రీనివాసరావులు కారుమంచి కాలువను పరిశీలించారు. రెగ్యులేటర్ వద్ద నీటి విడుదలను పరిశీలించి సాగర్ అధికారులతో మాట్లాడారు. కాల్వకు నీటిని పెంచాలని కోరారు. రైతులకు నీరు అందే విధంగా సాగర్ అధికారులు సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

సిపిఎస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-చీమకుర్తి

ఒంగోలులో విశ్వం ఎడ్యుటెక్ ల్యాబ్స్ నిర్వహించిన జిల్లాస్థాయి అబాకస్ వేదిక్ మ్యాథ్స్ పోటీలలో స్థానిక చీమకుర్తి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు చిన్నపరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి స్టార్ జూనియర్స్ టూ విభాగంలో మొదటి బహుమతిని సాధించాడు. సీనియర్స్ స్థాయిత్రీ విభాగంలో మూలే యశ్వంత్ రెడ్డి తృతీయ బహుమతి సాధించాడు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ఎం.చంద్రశేఖర్, డైరెక్టర్ ఎన్.విద్యా పవన్, పాఠశాల అడ్వైజర్ కరిచేటి హనుమంతరావు, ప్రధానోపాధ్యాయుడు రామాంజనేయులు, అకడమిక్ ఇంచార్జ్ కోటేశ్వరరావు, బి.అనసూయ విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఒంగోలులో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో జనవరి 24వ తేదీన జరిగిన చిత్రలేఖన పోటీలలో శింగరాయకొండ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లా స్థాయి బహుమతులు సాధించినట్లు చిత్రలేఖన ఉపాధ్యాయుడు జేవీ సుబ్బారావు తెలిపారు. పాఠశాలకు చెందిన కే.సౌమ్య, జి.జస్మితలు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి, కన్సోలేషన్ బహుమతులను సాధించగా ఆదివారం సాయంత్రం వారికి బహుమతి ప్రదానం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ఇచ్చిన చిత్రలేఖన ఉపాధ్యాయుడు జేవి సుబ్బారావును పాఠశాల సిబ్బంది అభినందించారు.

ద్రావణంతో కాయకు గట్టితనం

ప్రజాశక్తి-కొండపి

రైతులు వేసిన పంటలు పూత రాలకుండా కాయ గట్టిదనం పెరగాలంటే కోడిగుడ్డ -నిమ్మరసం ద్రావణం అవసరం అని డీపీఎం యు.సుబాషిని, యూనిట్ ఇన్‌చార్జి రంజిత్ కుమార్ తెలిపారు. సోమవారం కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణంపై అవగాహన కార్యక్రమం కట్టవారి పాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ ద్రావణం తయారీ విధానం, ఉపయోగాలపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్రావణంతో పూత రాలకుండా కాయ గట్టిదనం పెరుగుతుందని, మొక్కలకు అధిక బలం మరియు పోషకాహారం అందుతుందన్నారు. తాలు లేకుండా మంచి విత్తనాలు ఏర్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ రైతు రాఘవులు, మద్దాల సుబ్బారావు, రమణయ్య, సింగయ్య, మాల కొండయ్య, గౌతమీ, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పుట్లూరి కొండారెడ్డి

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

ప్రజాశక్తి-దర్శి

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బిల్లులో మన రాష్ట్రానికి నిరాశ పరిచారని కాంగ్రెస్ నియోజవకర్గ ఇన్‌చార్జి పుట్లూరి కొండారెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌డిఎ కూటమిలో భాగస్వామ్యమై ఉండి ఏమి సాధించారని ప్రశ్నించారు. రైతులు, నిరు పేదలు, నిరుద్యోగులకు ఏమాత్రం ఉపయోగంలేని బిల్లును ప్రవేశపెట్టడం దుర్మార్గమైన చర్యని పేర్కొన్నారు. టిడిపిపై ఆధారపడిన ప్రభుత్వం ఉండి కూడా కనీసం రాష్ట్రానికి నిధులు తీసుకురాలేని దౌర్భాగ్యంలో ఉన్నారంటే ఈ రాష్ట్రానికి మీరేం సాధిస్తారని నమ్మాలని అన్నారు. జనసేన, తెలుగుదేశం, వైసిపి కలిపి 25 ఎంపీ సీట్లు నరేంద్ర మోడీ కాళ్ల కింద పెట్టి దాసోహం చేస్తున్నారే గాని రాష్ట్రం అభివృద్ధి కోసం ఏమాత్రం ప్రయత్నం చేయలేదని అన్నారు. ఇప్పటికైనా 25 మంది ఎంపీలు రాజీనామా చేసి మళ్లీ ఎలక్షన్‌కి రమ్మని కోరారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రత్యేక హెూదా, రాజధాని, పోలవరానికు నిధులు తీసుకురావాల్సిన బాధ్యత ఉందని అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తామని తెలిపారు.

పెళ్లి కుమార్తెను ఆశీర్వదిస్తున్న కదిరి బాబురావు

పెళ్లి కుమార్తెకు 'కదిరి' ఆశీర్వాదం

ప్రజాశక్తి - సిఎస్ పురం

మండలంలోని కంభంపాడు గ్రామానికి చెందిన సుంకరి ప్రకాశ్, పద్మ దంపతుల కుమార్తె మానస వివాహం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు సోమవారం హైదరాబాద్‌లోని వధువు నివాస గృహంలో పెళ్లి కుమార్తెను సోమవారం ఆశీర్వదించారు. కార్యక్రమంలో కదిరి బాబురావు విద్యాసంస్థలు ఛైర్మెన్ కెవి ప్రకాశరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కదిరి పిచ్చయ్య, కదిరి కృష్ణ, నున్నా నారాయణ, కొట్టే శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎస్‌పిని కలిసిన ట్రైనీ డిఎస్‌పి అభిషేక్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో ప్రాక్టికల్ శిక్షణ కోసం వచ్చిన 2023వ బ్యాచ్‌కు చెందిన ట్రైనీ డిఎస్పి రావూరి అభిషేక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ తుషార్ డూడిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో అంకితభావంతో విధులు నిర్వహించి, విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని ఎస్పీ సూచించారు. పశ్చిమ గోదావరికి చెందిన ట్రైనీ డిఎస్పి అనంతపురం పీటీసీలో శిక్షణ పూర్తి చేశారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో 6 నెలల పాటు ప్రాక్టికల్ శిక్షణ పొందనున్నారు.

ఎస్పీని కలిసిన ట్రైనీ డీఎస్పీ రావూరి అభిషేక్

చిన్నగంజాంలో రెండు గ్రూపుల ఘర్షణ

- ఏరియా వైద్యశాల్లో చేరిన క్షతగాత్రులు
- అవుట్ పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - చీరాల

చిన్నగంజాం మండలంలో ఇరువర్గాలు ఒకరిపై కొరు దాడులు చేసుకున్న ఘటన సోమవారం జరిగింది. చీరాల ఏరియా వైద్యశాల అవుట్ పోస్ట్ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చిన్నగంజాం గ్రామానికి చెందిన పవన్ కుమార్ అనే వ్యక్తి తమపై ఉద్దేశపూర్వకంగానే పాత కక్షలు మనసులో ఉంచుకొని దాడి చేశారని అదే గ్రామానికి చెందిన సుబ్బిరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. పవన్ కుమార్ అనే వ్యక్తి ఆదివారం వ్యవసాయ పనులు ముగించుకొని ధాన్యం బస్తాలతో టైరు బండిపై వెళుతుండగా అదే మార్గంలో ట్రాక్టర్‌పై వస్తున్న శ్రీనివాసరెడ్డి వాహనం టైరు బండికి తగలడంతో వడ్లు బస్తాలు పగిలి ధాన్యం కారడంతో ఇద్దరి మధ్య కొంత స్వల్ప ఘర్షణ జరిగి తాత్కాలికంగా సర్దుమనిగింది. అయితే ఆ సమయంలో ఇరువురు ఇంటికి వెళ్లిపోయినప్పటికీ జరిగిన విషయాన్ని మనసులో ఉంచుకొని పవన కుమార్, మరి కొందరు కలిసి తమపై సోమవారం దాడికి తెగబడ్డారని సుబ్బారామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి పిర్యాదులో పేర్కొన్నట్లు అవుట్ పోస్ట్ పోలీసులు తెలిపారు. దాడుల్లో శ్రీనివాసరెడ్డి తలకు గాయం కాగా, సుబ్బిరామిరెడ్డి చేతికి తీవ్ర గాయమైంది. ఇదిలా ఉండగా పవన్ కుమార్ అధికార పార్టీ చెందిన నేతకాగా క్షతగాత్రులు ప్రతిపక్షనేతలు కావడంతో కొంత రాజకీయ రంగు పులుముకుంది.

చికిత్స పొందుతున్న శ్రీనివాసరెడ్డి, సుబ్బరామిరెడ్డి

మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని తూర్పుచౌట పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్ జి ఉమామహేశ్వరరావు అధ్యక్షత న 53వ ప్రకాశం జిల్లా అవతరణ దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భగా ఎస్ఎన్.పాడు మండలం ఎండ్లూరు ఎకెఎన్ చారిటీబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 10వతరగతి విద్యార్ధులకు యుటిఎఫ్ సంకలనం చేసిన మోడల్ టెస్ట్ పేపర్లను 43మంది విద్యార్థులకు ట్రస్ట్ ప్రతినిధి అట్లూరి రామారావు సోమవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సుధాకర్ మాట్లాడారు. ముందుగా సరస్వతీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఎంఇఎఫ్ రాష్ట్ర నాయకులు టి ఆల్ఫ్రెడ్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

మహాప్రాకారం నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దాతలు

నారాయణస్వామి ఆదాయం రూ.1.32 లక్షలు

ప్రజాశక్తి - సిఎస్ పురం రూరల్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయానికి ఆదివారం రూ.1,32,809 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వ హణ అధికారి గిరిరాజు నరసింహ బాబు సోమవారం తెలిపారు. స్వా మి వారి దర్శనం టికెట్లు అమ్మకం ద్వారా రూ.47,600, లడ్డు ప్రసా దం అమ్మకం ద్వారా రూ.22,480, స్వామి వారి ఆలయం వద్ద నిర్వ హిస్తున్న శాశ్వత అన్నదాన పథకం నిర్వహణకు దాతలు ఇచ్చిన విరా ళాలు రూ.23,596, మహా ప్రాకార నిర్మాణానికి రూ.30,001, ఇతర విరాళాలు రూ.9,132 వచ్చినట్లు చెప్పారు. ఇందులో ఆలయ మహా ప్రాకారం నిర్మాణానికి జైపూర్‌కు చెందిన అట్లా భీమరాజు, ఉషారాణి దంపతులు రూ.30,001 ఇచ్చినట్లు చెప్పారు.

జ్యోతియ్య మృతి పట్ల మంత్రి గొట్టిపాటి సంతాపం

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక వేత్త, విశ్రాంత సైనికుడు పంతంగి జ్యోతియ్య మృతి పట్ల మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రగాఢ సంతాపం తెలిపారు. సామాజిక కార్యక్రమాలకు దిక్సూచిగా నిలిచి, నేత్రదానం చేస్తే మరో జన్మ ఉండదనే మూఢ నమ్మకంతో ఉన్న వాళ్ళను నేత్రదానం చేయండి. మరో ఇద్దరికి చూపు ఇవ్వండి అంటూ ప్రజలను ఎంతగానో చైతన్యవంతులను చేసిన సేవా ప్రస్థానం జ్యోతియ్య సొంతమని అన్నారు. పాతవస్తువులు, బట్టలు సేకరించి నిరుపేదలకు పంచుతూ, ఎవరి ఇంట నైనా కార్యక్రమాల్లో మిగిలిన ఆహార పదార్థాలు సేకరించి నిరుపేదలకు అందించి ఆయన మానవత్వం చాటుకుని ఎందరికో స్ఫూర్తిగా నిలిచిన మంచి మనిషి జ్యోతియ్య అని పేర్కొన్నారు.

జ్యోతియ్య

కలశాలతో ఊరేగిస్తున్న మహిళలు

ఘనంగా తిరునాళ్ల

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక బద్రావతి సమేత భావన ఋషి స్వామి దేవస్థానం తిరునాళ్ల ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక గాంధీ నగర్ కోదండరామస్వామి ఆలయం నుంచి భావన ఋషి దేవస్థానం వరకు 108 మంది మహిళలు కలశాలతో ఊరేగింపుగా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం దేవస్థానంలో విశేష పూజలు నిర్వహించారు. పులి పతాకావిష్కరణ చేశారు. అన్నదానం నిర్వహించారు. కార్యక్రమాలలో దేవస్థానం గౌరవ సలహాదారులు తాటికొండ వెంకట సుబ్బారావు, అధ్యక్ష, కార్యదర్శులు దొంతు వెంకటేశ్వర్లు జట్ల మురళీధర్, అధికారి వాసి వెంకటేశ్వర్లు, పద్మశాలియ సంఘం నాయకులు బండి వెంకటేశ్వర్లు, సోమయ్య, సిహెచ్ అశోక్, కడవ రామకృష్ణ, పుత్తూరు ఆంజనేయులు, రాఘవ, మార్కండేయ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహ శంకుస్థాపనలో వైసీపీ కౌన్సిలర్లు

- శంకుస్థాపన చేసిన మాజీ మంత్రి డాక్టర్ పాలేటి
- చీరాలలో హాట్ టాపిక్‌గా మారిన శంకుస్థాపన
- గడియార స్తంభం సెంటర్‌లో ఏర్పాటు కానున్న విగ్రహం

ప్రజాశక్తి - చీరాల

చీరాల గడియారం సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు, మునిసిపల్ వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్ బాబు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి శంకుస్థాపన చేశారు. మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు తోపాటు వైసిపి కౌన్సిలర్లు గుంటూరు ప్రభాకరరావు, బత్తుల అనీల్ హాజరై కొబ్బరికాయలు కొట్టి ఎన్టీఆర్ చిత్రపటానికి పూల దండలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు మున్సిపల్ అనుమతి కోరగా కౌన్సిల్ అనుమతి లభించడంతో నేడు విగ్రహ ఏర్పాటు కోసం శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మునిసిపల్ వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్ బాబు, కౌన్సిలర్లు అనీల్, గుంటూరు ప్రభాకరరావు ముగ్గురు వైసీపీకి చెందినవారు కావడం, తెలుగుదేశంకు చెందిన ఎమ్మెల్యే కొండయ్య, టిడిపి నేతలు లేకుండా హడావుడిగా ఎన్టీఆర్ విగ్రహ శంకుస్థా పన చేయడంపై తెలుగు తమ్ముళ్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం పార్టీ అధినేత ద్రుష్టికి తీసుకు వెళ్ళినట్లు సమాచారం. ఎన్టిఆర్‌ను పార్టీ పరంగా కాకుం డా అందరికి ఆత్మీయులని, కాబట్టి కౌన్సిలర్లుగా తాము విగ్రహ ఏర్పాటుకు ఆమోదం తెలిపామని, అందుకే శంకుస్థాపనలో పాల్గొన్నట్లు వైసిపి కౌన్సిలర్లు వారి సన్నిహితులతో చెప్పడం విశేషం. దీంతో ఎన్టీఆర్ విగ్రహ శంకుస్థాపన పట్టణంలో హాట్ టాపిక్‌గా మారింది.

విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న వైసిపి కౌన్సిలర్లు

ఉత్తమ బోధన.. నాణ్యమైన భోజనం..

- స్ఫూర్తి దాయకంగా మేదరమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
- విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి -మేదరమెట్ల

మేదరమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ బోధనతో నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నారు. పాఠశాలలో మొత్తం 400 మంది విద్యార్థిని,విద్యార్థులు ఉండగా 380 మంది మధ్యాహ్నభోజనం చేయడం సంతోషంగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి. అంజయ్య తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని ఎక్కువ మంది విద్యార్థులు తింటున్నట్లు తెలిపారు. మధ్యాహ్నభోజన పథకం విద్యార్థులకు చాలా ఉపయోగకరంగా ఉందని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో భోజన సమయంలో బాలికలకు ముగ్గురు ,బాలురకు ముగ్గురు పర్యవేక్షకులుగా ఉపాధ్యాయ సిబ్బంది వ్యవహరిస్తున్నట్లు

మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థినులు

తెలిపారు. గతేడాది పదవ తరగతి పరీక్షల్లో తమ విద్యార్థులు 85 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన

అంజయ్య, ప్రధానోపాధ్యాయుడు

తెలిపారు. చదువు విషయంలో ఎలా సహకరిస్తున్నారో, మధ్యన భోజనం విషయంలో పాఠశాల సిబ్బంది తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు .సోమవారం మంగళవారం, బుధవారం, గురువారం మరియు శుక్రవారం మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు కోడిగుడ్లు పెడుతున్నట్లు తెలిపారు. గురు, శుక్రవారాల్లో రాగి జావా, మంచి విటమిన్స్ కలిగిన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. తమ పాఠశాలలో ప్రశాంత వాతావరణం, క్రీడలకు, చదువుకోవడానికి అన్ని వసతులు ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులను తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కాలువలోకి దూసుకెళ్లి బస్సు

కాలువలోకి దూసుకెళ్లిన పెళ్లి బస్సు

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-పర్చూరు

పెళ్లి బృందంతో వస్తున్న బస్సు కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ఘటన పర్చూరు– చీరాల ఆర్ అండ్ బి రోడ్డు లోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాల సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... ఓస్కూల్ బస్సులో పెళ్లి బృందం చీరాల నుంచి నరసరావుపేటకు వెళ్లింది. వివాహ వేడుకల అనంతరం తిరిగి చీరాల తిరిగి వస్తుండగా మంచు కారణంగా రోడ్డు సరిగా కనిపించకపోవడంతో బస్సు కాలువలకు దూసుకెళ్లింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరూ గాయపడలేదు. తృటిలో పెను ప్రమాద,ం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - రేపల్లె

మండల పరిధిలోని నల్లూరిపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త బేతపూడి మోషే ఇటీవల అనారోగ్యతో మతి చెందాడు. బాధిత కుటుంబానికి నల్లూరిపాలెం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వీరవల్లి శివరామకష్ణ 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ బేతపూడి మోషే మృతి చాలా బాధాకరం అన్నారు. వారి కుటుంబానికి నల్లూరి పాలెం చారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి -యద్దనపూడి

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ లక్ష్మినారాయణ మాట్లాడుతూ ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలన్నారు. ఎస్డబ్ల్యూపిసి షెడ్లను పూర్తి స్థాయిలో ఉపయోగించి గ్రామాలలో చెత్త లేకుండా చూడాలన్నారు. ఇఒపిఆర్డి టివి. కృష్ణ మాట్లాడుతూ పిఆర్ ఒన్ యాప్‌లో అన్ని కార్యక్రమాలు నమోదు చేయాలన్నారు. పరిశుధ్య మెరుగుదలకు కృషి చేయాలన్నారు. వీధుల్లో చెత్తా చెదారం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇఇఎంటి -2025

పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-అద్దంకి

స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వి. విజయ్ రామరాజు విజయవాడలోని తన కార్యాలయంలో ఇఇఎంటి–2025 ఫలితాలను సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. వెంకటరావు (వ్యవస్థాపక అధ్యక్షులు, ఎడ్యుకేషనల్ ఎపి ఫనీ), పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి (కన్వీనర్, ఎడ్యుకేషనల్ ఎపి ఫనీ) పాల్గొన్నారు. ఇఇఎన్‌టి –2025 పరీక్షలు 2024 డిసెంబర్ 29 ప్రిలిమినరీ, 2025 జనవరి 19న మెయిన్స్ నిర్వహించారు. మెయిన్స్‌లో 50 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థుల గుర్తింపును ఆన్‌లైన్ ప్రొక్టరింగ్ ద్వారా ధవీకరించబడింది. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన 94 మంది విద్యార్థులకు మొత్తం రూ. 5,03,000 నగదు బహుమతులు ప్రకటించారు. ట్రోఫీలు, మెమోంటోలు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేయనున్నారు. ఈనెల 28న విజయవాడ ఎంబి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులు, మెడల్స్, మెమోంటోలు అందజేయనున్నారు. 7వ తరగతిలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ,ద్వితీయ,తతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా రూ.20,000, రూ.15,000, రూ.10,000 చొప్పున అందజేశారు. అదే విధంగా పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ,తతీయ స్థానాలు సాధించిన వారికి వరుసగా రూ.30,000, రూ.25,000, రూ.20,000 నగదు బహుమతులు అందజేశారు.

7వ తరగతిలో విజేతలు

మొదటి బహుమతి దాసరి లలితేష బియస్ఆర్ఎం

పరీక్షా ఫలితాలు విడుదల చేస్తున్న విజయరామరాజు

పిపియల్ హైస్కూల్ సంజయ్ నగర్, ధర్మవరం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ద్వితీయ బహుమతి పాటకంపూడి యశ్వంత్ కుమార్ బివి. సుబ్బారెడ్డి ఎంసిహెచ్, కండ్రిగ, విజయవాడ అర్బన్, ఎన్‌టిఆర్ జిల్లా. తృతీయ బహుమతి అటపాకల నాగచైతన్య కెఎన్ఆర్ ఎంసిహెచ్, బీబీ.నగర్, నెల్లూరు జిల్లా సాధించారు.

పదోతరగతిలో విజేతలు

ఒక్కిసాల ఓబులేస్ బిఎస్ఆర్ఎంపిఎల్ హైస్కూల్, సంజయ్ నగర్, ధర్మవరం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ద్వితీయ బహుమతి రూగడ జ్యోత్స్న జిపి ఉన్నతపాఠశాల, మక్కువ మండలం, మన్యం జిల్లా. తృతీయ బహుమతి సిహెచ్. వెంకట కాశీవిశ్వనాథ్ జిపి ఉన్నత పాఠశాల, దొమ్మర నంద్యాల, మైలవరం మండలం, కడప జిల్లా సాధించినట్లు ఎపి ఎడ్యుకేషనల ఎపి ఫని కన్వీనర్ పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి తెలిపారు.

60 మంది విద్యార్థులు ఉంటే మోడల్ స్కూల్

ప్రజాశక్తి-కొండపి

ప్రైమరీ పాఠశాలలో 45 నుంచి 60 మంది విద్యార్థులు ఉంటేనే ఆ పాఠశాలను మోడల్ స్కూల్‌గా గుర్తించడం జరుగుతుందని ఎంఈవోలు కె.సురేఖ, రామారావులు తెలిపారు. సోమవారం నాడు కొండపిలోని ఎమ్మార్సీ భవనంలో రీ–స్ట్రక్చింగ్ కమిటి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాఠశాల రీ–స్ట్రక్చింగ్ మీద అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని హెచ్ఎంలకు తెలియజేశారు. ఈ కమిటీ సమావేశంలో తహశీల్దారు మురళి, ఎంపీడీవో రామాంజనేయులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు అందుకున్న బి.రామంజనేయులను ఘనంగా సత్కరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ రామంజనేయులు

నేడు జ్వాలాతోరణం పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-బాపట్ల

మహాకవి శ్రీశ్రీ మహా ప్రస్థానం తెలుగు సాహిత్యంలో మహా ప్రభంజనాన్ని సష్టించిన మహాప్రస్థానం గేయాలు పుస్తక రూపం ధరించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా మహాప్రస్థానం అమతోత్సవాల వేడుకలు మంగళవారం బాపట్లలో నిర్వహిస్తున్నట్లు ఫోరం ఫర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ సాహిత్య నిధి సౌజన్యంతో ప్రచురించిన జ్వాలాతోరణం మహాప్రస్థానంపై 75 మంది అమర సాహితీవేత్తల అభిప్రాయాలతో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న పుస్తకావిష్కరణకు అడిషనల్ ఎస్‌పి టిపి.విఠలేశ్వర్, విజయవాడ శ్రీశ్రీ సాహిత్య నిధి అధినేత, కవి సింగంపల్లి అశోక్ కుమార్ హాజరుకానున్నట్లు ఆయన తెలిపాం

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కారంచేడు

ఎస్‌సి వర్గీకరణ కోసం ఈనెల 7న నిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు కోరారు. చలో హైదరాబాద్ కార్యాక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బుడం గుంట్ల లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణ కోసం ఈనెల 7న హైదరాబాదులో మందకష్ణ మాదిగ ఆధ్వర్యంలో లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగలందరూ జయప్రదం చేయాలని కోరారు. భారతదేశంలోనే కనీవిని ఎరుగని రీతిలో నిర్వహిస్తున్న అతిపెద్ద సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో దుడ్డు వందనం మాదిగ, జంగ్రాజుపల్లి నాగరాజు, తేళ్ల పుల్లరాజు, కట్టెంపూడి యోహాను, దుడ్డు మోషే,తేళ్ల ఏరువాక, పుణేశ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతా వారోత్సవాలు

ప్రజాశక్తి - చీరాల

ప్రమాదంలో గాయపడిన వారిని రక్షిస్తే ప్రభుత్వం పారితోషికం అందిస్తున్నట్లు చీరాల ఆర్‌టిఎ రామకష్ణ రెడ్డి తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఏరియా వైద్యశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారిపై ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులను తక్షణమే సమీపంలోకి వైద్యశాలకు తరలిస్తే వారికి ప్రభుత్వం పారితోషకం అందిస్తుందని తెలిపారు. క్షతగాత్రులను హాస్పటల్‌కు తీసుకెళ్లినప్పుడు వైద్యులు సకాలంలో స్పందించి వైద్య పరీక్షలు నిర్వహించి వారిని రక్షించాలన్నారు. వాహన చోదకులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. అనంతరం రోడ్డు భద్రత నింబంధలనకు సంబంధించిన కరపత్రాలు వైద్య సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ నరేంద్ర, డాక్టర్ రాజా సల్మాన్, డాక్టర్ సుభాషిణి, డాక్టర్ యాకోబు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మద్యం విక్రేత అరెస్టు

ప్రజాశక్తి - రేపల్లె

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని స్థానిక ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు సోమవారం అరెస్టు చేశారు. మండల పరిధిలోని చౌడాయ పాలెంలో ఓ వ్యక్తి మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. దీంతో ఎక్సైజ్ సిఐ దివాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గొట్టిపాటి బాబూరావును అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 8 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

రవాణా రంగ సేవల

ప్రైవేటీకరణ వద్దని నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కేంద్ర ప్రభుత్వం రవాణా రంగ సేవల ప్రైవేటీకరణ ప్రయత్నాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆల్‌ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల రవాణా రంగంలో సేవలన్నింటినీ ప్రైవేటుపరం చేయాలని జీవోలు తెచ్చినట్లు పేర్కొన్నారు. ఈ జీవోల ప్రకారం అన్ని రాష్ట్రాల్లో, అన్ని జిల్లాల్లో అమలుకి కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రైవేట్ సేవలను ఆలిండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. సేవలు ప్రైవేటుపరం అవడం వల్ల మొత్తం లైసెన్సు ఫీజులు పెరిగే అవకాశం ఉందన్నారు. జవాబుదారీతనం లేని పరిస్థితి నెలకొంటుందని చెప్పారు. దీని ఫలితంగా రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికుల జీవన పరిస్థితి దారుణంగా ఉంటుందన్నారు. డిసెంబర్‌లో పార్లమెంట్ సమావేశాలు సందర్భంగా బిఎన్ఎస్ చట్టాన్ని తెచ్చారని, బి.ఎన్.ఎస్ చట్టం అమలయితే ఏదయినా ఆక్సిడెంట్ అయితే రూ.10 లక్షల జరిమానా కట్టవలసి వస్తుందన్నారు. లేకుంటే 10 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించవలసి ఉంటుందన్నారు. ఈ విధానాలను వ్యతిరేకిస్తూ మార్చి 24న ఛలో పార్లమెంట్ కార్యక్రమం చేపట్టనున్నట్లు ప్రకటించారు. రాబోయే రోజుల్లో పార్లమెంటు సభ్యులకు, యం.యల్.ఏ.లకు, డిటిసి అధికారులకు రాయబారాలు నడపాలని శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో మహ్మద్ బేగ్, హుస్సేన్, రాజేష్, హరి, వెంకటేష్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న దృశ్యం

'ఉపాధి' కల్పించడంలో

నిర్లక్ష్యం వహిస్తే సహించం..

- బిసి కార్పొరేషన్ రుణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి
- కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉపాధి హామీలో లక్ష్యం మేరకు పనిదినాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. వ్యవసాయ పనులతో కూలీలు రావడం లేదంటూ ఉపాధి పనిదినాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమన్నారు. సోమవారం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫారం పాండ్స్, ఫిష్ పాండ్స్ వంటి వ్యవసాయ - అనుబంధ ఉపాధి పనులపై ఎంపిడిఒలు, ఏపిఒలు దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రారంభించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని తెలిపారు. వచ్చే వారం గోకులం షెడ్డుల నిర్మాణ డబ్బులు లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతాయన్నారు. ఎంబుక్ వంటి పనులను పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. బిసి కార్పొరేషన్ రుణాల కోసం 7వ తేదీ లోగా దరఖాస్తులు పెట్టుకునేలా సచివాలయ స్థాయిలో అర్హులకు అవగాహన కల్పించాలన్నారు. వివిధ హౌసింగ్ పథకాలలో జరుగుతున్న నిర్మాణాలలో ప్రతివారం స్పష్టమైన పురోగతి కనిపించేలా చూడాలని చెప్పారు. కేవలం హౌసింగ్ ఏఇలు మాత్రమే కాకుండా ఎంపిడిఒలు ఈ విషయంపై దృష్టి సారించాలని ఆదేశించారు. సచివాలయాలలో పారిశుధ్యం, స్కూల్ టాయిలెట్ల తనిఖీ, బయోమెట్రిక్ హాజరు, సేవా సర్వీసుల ఏమౌంట్ డబ్బులు సకాలంలో జమ చేయడం, హౌస్ జియో కో-ఆర్డినేట్స్, ఎన్.పి.సి.ఐ. నమోదు విషయంలో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్యంతో పాటు మంచి నీటి కుళాయి కనెక్షన్లు, ఇంటి పన్నులపై దృష్టి పెట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్సులో హౌసింగ్ పీడీ పి. శ్రీనివాస ప్రసాద్, డిపిఒ జి.వెంకటనాయుడు, డ్వామా పీడీ జి.జోసఫ్ కుమార్, జడ్పీ సిఇఒ బి.చిరంజీవి, డిఆర్‌డిఏ పీడీ టి.రవి కుమార్, పరిశ్రమల జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

యువతకు సరైన మార్గదర్శకత్వం అవసరం

- ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల
- ఘనంగా లియో గ్లోబల్ ఓవర్సీస్ బ్రాంచ్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రపంచ స్థాయి విద్యను పొందే విధంగా లియో గ్లోబల్ ఓవర్సీస్ సంస్థ మద్దతుగా నిలుస్తుందని, యువతకు సరైన మార్గదర్శకత్వం అవసరమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు. ఒంగోలు లాయర్‌పేటలో ప్రముఖ అంతర్జాతీయ విద్యా సంస్థ లియో గ్లోబల్ ఓవర్సీస్ ఒంగోలు బ్రాంచ్‌ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒంగోలు విద్యార్థులకు ఒక గొప్ప అవకాశం లభించిందని, ప్రపంచస్థాయి విద్యను పొందే దిశగా లియో గ్లోబల్ ఓవర్సీస్ సంస్థ మద్దతుగా నిలుస్తుందన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ లియో గ్లోబల్ ఓవర్సీస్ ఒంగోలు బ్రాంచ్ ద్వారా స్థానిక విద్యార్థులు విదేశీ విద్యకు మరింత చేరువయ్యే అవకాశం పొందారన్నారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘం అధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త మండవ మురళీకృష్ణ, లియో గ్లోబల్ ఓవర్సీస్ ఒంగోలు బ్రాంచ్ హెడ్ పాలపర్తి విజేష్ రాజ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ప్రసన్నలక్ష్మి పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల

నేటి నుంచి సదరం సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సదరం సర్టిఫికెట్లు పున్ణ పరిశీలన ఒంగోలు నగరంలోని జిల్లా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఈ నెల 4 నుంచి ప్రారంభమవుతుందని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ టి.జమున ఒ ప్రకటనలో తెలిపారు. లోకోమోటివ్ ఆర్థోపెడిక్, ఈఎన్‌టి, వినికిడి లోపం, మానసిక, కంటి విభాగాల్లో జిజిహెచ్ పరిధిలో పున్ణపరిశీలన జరుగుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా ఈఎన్‌టి విభాగంలో 4926 మంది, ఆప్తమాలజీ విభాగంలో 2,726 మంది, ఆర్థోపెటిక్ విభాగంలో 6,040, సైకియాట్రి విభాగంలో 5,486 మందికి పరీక్షలు చేయవలసి ఉందన్నారు. రోజువారీ సామర్థ్యాన్ని బట్టి డిఆర్‌డిఏ సిబ్బంది ద్వారా నోటీసులు అందుకున్న వారు, వారు ఇచ్చిన తేదీల ప్రకారం జిజిహెచ్‌లో పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే వైద్యులు, సిబ్బందిని నియమించామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, డిసిహెచ్, డిఆర్‌డిఏ అధికారులతో సమన్వయం చేశామన్నారు.

నేడు ఎల్ఐసి ఎఐఎ మహాసభ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా ఒంగోలు బ్రాంచ్ 5వ మహాసభ మంగళవారం నాడు జరుగుతుందని యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు యు.వెంకటేశ్వర్లు, సిహెచ్.వి.సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు యుటిఎఫ్ కార్యాలయంలో (డిఆర్ ఆర్ ఎం హైస్కూల్ ఎదురు) నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎల్ఐసి పరిరక్షణకు, ఏజెంట్ల హక్కుల సాధనకు ఏర్పడిన యూనియన్ గత అనేక సంవత్సరాల నుండి చేసిన పోరాటాల ఫలితంగా పలు హక్కులను సాధించుకోవటం జరిగిందన్నారు. ఈ మహాసభలో గత కార్యక్రమాలను సమీక్షించుకుని, భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. మహాసభకు ముఖ్య అతిథులుగా యూనియన్ నెల్లూరు డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బెజవాడ శివయ్య, సి.హెచ్.నరసింహారావు హాజరవుతారని తెలిపారు. కావున ఒంగోలు బ్రాంచ్ పరిధిలోని ఎల్ఐసి ఏజెంట్లు ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో 'నాగరాజు' ప్రతిభ

గన్‌మెన్‌కు కలెక్టర్ అభినందనలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ గ్రౌండ్ లో జరిగిన జిల్లా స్పోర్ట్స్ మీట్‌లో అథ్లెటిక్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా కలెక్టర్ గన్‌మెన్ నాగరాజును సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జె.వెంకట మురళి అభినందించారు. క్రీడా పోటీల్లో నాగరాజు నాలుగు బంగారు పథకాలు, ఒక సిల్వర్ పతకాన్ని గెలుపొందారు. 1500 మీటర్లు, 800 మీటర్లతో పాటు రిలే పోటీల్లో పాల్గొన్న నాగరాజు ప్రతిభ చూపి పతకాలు గెలుచుకున్నారు.

నాగరాజును అభినందిస్తున్న కలెక్టర్

అద్భుతమైన క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు..

- ఎస్పీ తుషార్‌డూడీ
- ముగిసిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్
- విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేత

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో మూడు రోజులుగా నిర్వహించిన పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్‌లో అద్భుతమైన క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారని, ఇదే స్ఫూర్తిని విధి నిర్వహణలో సైతం కొనసాగించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. మూడు రోజులుగా నిర్వహించిన పోలీస్ వార్షిక స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగిసింది. ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. క్రీడా పోటీలలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వహించిన అన్ని క్రీడా పోటీలు కూడా అత్యంత ఉత్కంఠ భరితంగా సాగాయి. అనంతరం మూడు పోలీస్ సబ్ డివిజన్ల, హోం గార్డ్స్ విభాగం మరియు డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ నుండి పాల్గొన్న పోలీసు క్రీడాకారులు ముగింపు మార్చ్ చేసి జిల్లా ఎస్పీకి గౌరవ వందనం చేశారు. స్పోర్ట్స్ మీట్ లో విజేతలుగా నిలిచిన జట్లుకు, వ్యక్తిగత విజేతలను జిల్లా ఎస్పీ ట్రోఫీలు, మెడల్స్, సర్టిఫికెట్స్, బహు మతులు అందచేసి ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. పోలీస్ అంటేనే నిరంతరాయంగా విధులు, ప్రముఖుల రాకపోకలు, ముఖ్యమైన సమావేశాలు, ర్యాలీలు, బందోబస్తు, ఇతరత్రా డ్యూటీలతో క్షణం తీరిక లేకుండా ఉంటారన్నారు. ఆ సమయంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ లోపిస్తుందని, ఈ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం వల్ల పని ఒత్తిడితో నలిగిపోతున్న పోలీసు అధికారులకు సిబ్బందికి కాస్తంత ఊరట లభిస్తుందన్నారు. మరీ ముఖ్యంగా విధులతో పాటు నిరంతరాయంగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తూ, వ్యాయామం మంచి ఆహారపు అలవాట్లు పాటిస్తూ, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నారు. మంచి ఆరోగ్యంగా ఉంటేనే విధులను సమర్ధవంతంగా నిర్వహించగలమని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు విజేతలే, జయాప జయాల గూర్చి చింతించకుండా, వాటిని సంతోషంగా స్వీకరించాలని సూచించారు. ఈ పోటీల్లో విజేతలైన వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్ ను విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన అధికారులకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లకు, పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ మెమెంటోలను అందజేసి అభినందించారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో ఓవర్ ఆల్ విజేతగా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ జట్టు నిలిచింది. పురుషుల విభాగంలో ఓవర్ ఆల్ విజేతగా ఏపిఆర్‌సికి చెందిన జి కృష్ణ నిలిచారు. మహిళల విభాగంలో ఓవర్ ఆల్ విజేతగా జి సునీత నిలిచారు. వాలీ బాల్ విజేతగా డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ జట్టు, రన్నర్ అప్ చీరాల సబ్ డివిజన్ జట్టు నిలిచాయి. కబడ్డీ విజేతగా బాపట్ల డివిజన్, రన్నర్ అప్ చీరాల సబ్ డివిజన్ జట్టు నిలిచాయి. టగ్ ఆఫ్ వార్ విజేతగా చీరాల సబ్ డివిజన్ జట్టు,రన్నర్ అప్ డిస్ట్రిక్ట్ ఆర్మ్డ్ రిజర్వ్ జట్టులు నిలిచాయి.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, చీరాల, బాపట్ల, రేపల్లె డిఎస్పీ మొయిన్, రామాంజనేయులు, శ్రీనివాసరావులు, సిసిఎస్ డిఎస్పీ జగదీష్ నాయక్, ఏ.ఆర్ డీఎస్పీ విజయ సారథి, ట్రైనీ డిఎస్పీ అభిషేక్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ అందజేస్తున్న ఎస్పీ తుషార్ డూడి